# కందసామి ★ చంద్రశేఖర్

రోజువారి బ్రీజ్ మీటింగుకు ఆవేళ కందసామిరావటం మా మిత్రబృందాన్ని ఆశ్చర్యపరిచింది. నిన్నరాత్రి రైల్లో కొడుకు బారసాలకి చినగంజాం వెళ్ళవలసినవాడు అనుకోకుండా ఇలా ఊడిపడటం ఆపైన ఎటువంటి విచారరేఖలూ లేకుండా కళకళలాడే ముఖంతో రావటం ఇందులో విశేషం.

"ఏరోయ్, ఊరికి వెళ్ళలేదం' అన్నాడు ప్రసాదరావు మా అందరి తరఫునా.

మా కందసామి మాతోపాటు ఒక ఎన్. జి. ఓ. ఏదో సామెత చెప్పినట్లు మా వాడికి అన్ని లక్షణాలు సలక్షణంగా ఉన్నైగాని, నత్తిమాత్రం జాస్తి మోతాదులో ఉంది. కందకు గురదలాగా మావాడికి నత్తి స్వతస్సిద్ధంగావచ్చి సొంతంగా ఉండిపోయింది. వాడు గోజూపడే అవస్థచూస్తే ఎవరికైనా గుండె కరిగిపోతుంది. గులకరాళ్లు నాలిక అడుగున పెట్టుకొని బీచిలో నెలల తరబడి సాధనచేసినా నత్తి అట్లాగే నిల్చిపోయింది. ఇంతకృషికి చివరకు మిగిలింది నిరాశ. ఇక విధిలేక 'అంతా మన మంచికే' అనేఫక్కీలో రోజులు నెట్టుకొస్తున్నాడు.

మిమ్మల్ని మా వాడి నత్తితో అవస్థ పెట్టదలుచుకోలేదు కాబట్టి వాడన్న మాటల సారాంశం ఇలా నడిచింది:

"రైలు తప్పి పోయిందిరా" అన్నాడు కందసామి.

"అదేమిటిరా, నిన్న ఆఫీసునుంచి గంట ముందే బయలుదేరావుగా" అన్నాడు ప్రకాశరావు.

"ఆఫీసునుంచి నేరుగా ఫ్లవర్ బజారువెళ్లి పూలుకొని, తర్వాత చైనా బజారులో శ్రీమతి పంపించిన లిస్టుప్రకారం వస్తువులు సేకరించి మాంబళం రూముకెళ్ళేసరికి చీకటిపడింది. గబగబా ఇంత అన్నంతిని ఆటోరిక్షా ఒకటి చేసుకొని సెంట్రల్‌లో పడేటప్పటికి టంగున ఎనిమిది కొట్టారు."

"ఏడిసినట్లేఉంది, నీ హీరోతనం. సరిగ్గా అటు రైలు కదుల్తున్నప్పుడు ఇటు ప్లాటుఫారంమీదికొచ్చి చెంగునఎగిరి ధూమశకటారోహణంచేస్తేనే నీకు తగుతుందిగాని ఇంత తొందరేమిటి. అయినా, ఇంత ముందరవెళ్ళి రైలందక పోవటమేమిటిరా" అన్నాడు శ్రీనివాసులు.

"పర్సు పిక్‌పాకెట్ అయిందేమోరా" అని రాగంతీశాడు ప్రకాశరావు.

"అబ్బ, ఉండుండిరా. వాణ్ణి చెప్పనియ్యండి. పర్సుకొట్టేయటం, తర్వాత రైలుతప్పటం చాలా పాతప్లాటురా" అన్నాడు ప్రసాదరావు.

"పర్సు ఎవ్వడూ కొట్టెయ్యలేదుగాని పర్సు జేబులో వేసుకోకుండానే వచ్చానని తెలుసుకుని, ఆ ఆటోరిక్షావాడినే వెనక్కితిప్పి రూముకెళ్ళి తిరిగి సెంట్రల్ చేరుకునేసరికి ఎనిమిదిన్నర" అన్నాడు కందసామి.

"వెరీగుడ్, నా లెక్కలో హీరోకింద జమకట్టాగాని చివరకు కళ్లు తేలేశావేమి" అన్నాడు శ్రీనివాసులు.

"మిగిలిన ఐదునిమిషాలు టిక్కెట్టు కొనటానికి సరిపోయినై" అని సాగదీశాడు కందసామి.

"ఖర్మ గాపోలు" అన్నారు ఎవరో.

కందసామి ముఖం కళ మారటంలో మాకు జాలేసింది. "అయితే ఏమయింది' అన్నాం.

"ఏముంది, అప్పుడే ముంచుకుపోయినట్లు నా నత్తి ముందుకొచ్చి నుంచుంది. బుకింగ్ క్లార్కుకి చినగంజాం చెప్పేసరికి నా తల కొట్టేసినంత పనైందనుకో. మొదట్లో రెండు సార్లు 'చి చి' అన్నా. అప్పటికీ అతను శాంతంగానే విన్నాడు. మళ్ళీ రెండుసార్లు 'చి చి' అనేసరికి అతడికి విసుగు పుట్టిందనుకుంటా. 'త్వరగా తేల్చవయ్యా' అన్నాడు.

> గుమాస్తా: "సార్. ఇవ్వాళ మధ్యాహ్నం సెలవు కావాలండి. మా యింట్లో వాళ్లకి చీరలూ అవీ నాణ్యం చెయ్యడానికి బజార్లో పనుందండి."
>
> మేనేజరు: "సెలవు తీసుకోడానికి వీల్లేదు."
>
> గుమాస్తా: "చాలా సంతోషం. మీ ఋణం తీర్చుకోలేను."

కౌంటరుదగ్గర జనం అంతా గొల్లుమంది. అక్కడే ఆత్మహత్య చేసుకోవాల్సిందిగాని టైము లేకపోయింది. చివరికి రెండుచేతులూ ఒకదానిపైన ఒకటిపెట్టి 'చిన్న' అనే అర్థం తీసి, రెండుచేతులూ గంజాయితాగే పోజు పెట్టి, అతడి బుర్రలో చినగంజాం అని ఎక్కించేసరికి ఉన్న ఐదు నిమిషాలు అయిపోయినై. ప్లాటుఫారం చేరుకునేసరికి వెన్నెక్కిరిస్తూ రైలు వెళ్లిపోయింది" అని ముగించాడు కందసామి.

"వెరీ సారీ, మిస్టరు కందసామీ! ఇటువంటి అన్యాయాలు జరుగుతూఉంటై. అవి దైవముచేసినతప్పులు. మానవమాత్రులం మనం చెయ్యగలిగిందేమీ లేదు" అంటూ ఓదార్చాడు శ్రీనివాసులు.

"ఏడిశావు నీ సానుభూతీ నువ్వూను. ఈ పేపరుచూడు" అన్నాడు కందసామిచేతిలో పేపరు లాక్కుని చదువుతున్న ప్రకాశరావు.

"ఘోర విపత్తు. నిన్నరాత్రి రైలు బండి ఒంగోలువద్ద పట్టాలనుండి తొలగి పడిపోయింది..."

"అంతా మనమంచికే" అన్నాడు అప్పుడేవచ్చిన అప్పర్ డివిజన్ క్లార్కు అప్పలాచార్లు. ★

ప్రసిద్ధమైన నంజన్‌గూడు పండ్లపొడి వారి
అగత్యమైన కుటుంబ ఔషధములు
కాస్మస్ — కస్తూరి మాత్రలు...సీసా 0-6-0
కర్జక్ — గోరోజన మాత్రలు.. " 0-8-0
బాలక్స్ — విరోచనమగుటకు మాత్రలు.. " 0-6-0
మా మందుల పూర్ణ జాబితాకు వ్రాయుడు
యునైటెడ్ కన్సర్న్, బందరు వీధి, మద్రాసు-1, విజయవాడ.